ప్రశాంతంగాఇం టర్మీడియట్‌పరీ క్షలు

పాలమూరు, మార్చి 1 : మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి శ్రీధర్ సుమన్ ప్రకటనలో పేర్కొన్నారు. చీఫ్ సెక్రటరీ ఆదేశాల మేరకు అన్ని పరీక్ష కేంద్రాల్లో టెలిమానస్ టోల్ ఫ్రీ సేవల గురించి బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో భయం, ఆందోళనలను తొలగించడానికి టోల్ ఫ్రీ ద్వారా సైకాలజిస్టులతో సలహాలు, సూచనలు పొందాలని సూచించారు. ఆంగ్ల పరీక్షకు జిల్లాలోని 33 పరీక్ష కేంద్రాల్లో 11,426మందికిగానూ 11,026 మంది హాజరుకాగా, 400మంది గైర్హాజరయ్యారన్నారు. జనరల్‌లో 9,085 మంది, ఒకేషనల్‌లో 1,941మంది ఉన్నారు.

1,298 మంది హాజరు

జడ్చర్ల టౌన్, మార్చి 1: జడ్చర్లలో ఏర్పాటు చేసిన ఐదు పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం మొదటి సంవత్సరం ఇంగ్లిష్ పరీక్షకు మొత్తం 1,372 మంది విద్యార్థులకు గానూ 1,298 మంది హాజరు కాగా, 74 మంది గైర్హాజరయ్యారు. జడ్చర్లలోని కోఎడ్యుకేషన్ ప్రభు త్వ జూనియర్ కళాశాలలో 215మంది విద్యార్థులకు గానూ 204 మంది హాజరయ్యారు. 11మంది గైర్హాజరయ్యారు. బాలికల ప్రభుత్వ జూనియ ర్ కళాశాలలో 294 మంది విద్యార్థులకు గానూ 287 మంది విద్యార్థులు హాజరుకాగా, ఏడుగురు గైర్హాజరయ్యారు. విశ్వవికాస్ జూనియర్ కళాశాలలో 341 మంది విద్యార్థులకు 307 మంది విద్యార్థులు హాజరయ్యారు. 34మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

వైష్ణవి జూనియర్ కళాశాలలో 326 మంది విద్యార్థులకు 313 మంది విద్యార్థులు హాజరు కాగా, 13మంది గైర్హాజరయ్యారు. చైతన్య జూనియర్ కళాశాలలో 196మంది విద్యార్థులకు 187 మంది పరీక్ష రాయగా, 9 మంది గైర్హాజరయ్యారు.

ఇంటర్ పరీక్ష కేంద్రం తనిఖీ

దేవరకద్ర, మార్చి 1 : మండల కేంద్రంలోని ప్రభుత్వ , ప్రతిభ జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న ఇంట ర్ పరీక్షా కేంద్రాలను శుక్రవారం తాసీల్దార్ శ్రీనివాసులు తనిఖీ చేశారు. మాస్ కాపీయింగ్‌కు తావులేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

కొనసాగుతున్న పరీక్షలు..

నారాయణపేట రూరల్, మార్చి 1 : ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా కొనసాగాయి. మొత్తం 4,232 మంది జనరల్ విద్యార్థులకు 4,047 మంది హాజరుకాగా, 185 మంది గైర్హాజరయ్యారు. అలాగే ఒకేషనల్‌లో 596 మందికి 566 మంది విద్యార్థులు హాజరుకాగా, 30 మంది గైర్హాజరయ్యారు. ఊట్కూర్‌లోని పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ శ్రీహర్ష పరిశీలించారు. అలాగే ఇతర కేంద్రాలను స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేసినట్లు కన్వీనర్ సుదర్శన్‌రావు తెలిపారు.

ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

• మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

కౌంటింగ్‌గదు లనుప రిశీలిస్తున్నకలె క్టర్‌ర వినాయక్

మహబూబ్‌నగర్, మార్చి 1 : మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసన మండలి ఉపఎన్నిక కౌంటింగ్‌కు సంబంధించి పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాలను కలెక్టర్ రవినాయక్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్‌రూం మ్యాప్‌లు రూపొందించాలని సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, జెడ్పీ సీఈవో రాఘవేంద్రరావు, ఆర్డీవో నవీన్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట టౌన్, మార్చి 1 : 2024–25 విద్యా సంవత్సరానికి మోడల్ స్పోర్ట్స్ స్కూల్, వాటర్ స్పోర్ట్స్ అకాడమీ(క్రీడా పాఠశాలలు)లో 5వ తరగతి ప్రవేశాల కోసం జిల్లాలోని గిరిజన బాలబాలికల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా(మహబూబ్‌నగర్, నారాయణపేట) గిరిజన అభివృద్ధి అధికారి ఛత్రూనాయక్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల వయస్సు 31 ఆగస్టు 2024 నాటికి 9 నుంచి 11ఏండ్లలోపు ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 6న మహబూబ్‌నగర్‌లోని క్రీడా ప్రాంగణంలో ఫిజికల్ టెస్ట్‌లు, వివిధ పోటీలు నిర్వహించి జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహిస్తామన్నారు. వీరిలో నుంచి 10 మంది బాలురు, 10 మంది బాలికలను రాష్ట్రస్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. తుది ఎంపికలు ఈనెల 21న హైదరాబాద్‌లో ఉంటాయని, ఆసక్తి గల విద్యార్థులు సంబంధిత ధ్రువీకరణపత్రాలతో ఈనెల 5వ తేదీలోగా మహబూబ్‌నగర్‌లోని గిరిజన అభివృద్ధి కార్యాలయంలో సమర్పించాలన్నారు.

ధరణి సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం

మూసాపేట, మార్చి 1 : ధరణి పోర్టల్‌లో ఉన్న సమస్యలపై పెట్టుకున్న అర్జీలను సత్వరమే పరిష్కరిస్తామని తాసీల్దార్ బ్రహ్మంగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా వ్యవసాయ భూముల సమస్యల పరిష్కారం కోసం రైతులు సమర్పించిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈనెల 9వ తేదీ వరకు చేసుకున్న అర్జీలను పరిశీలించి తమ పరిధిలో అయ్యే సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.

ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలి

• జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి

మాట్లాడుతున్నజి ల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మార్చి 1 : గ్రామీణ ప్రాంతాల ప్రజలకు న్యాయసేవలు విస్తృతంగా అందించేందుకు కృషి చేయాల్సిన అవసరముందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యాలయంలో పారాలీగల్ వలంటీర్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జడ్జి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయసేవలపై క్యాంప్‌లను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణి, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుట్టపాగ రఘుపతి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ యోగేశ్వర్‌రాజ్ యాదవ్, మల్లారెడ్డి, న్యాయవాదులు రవికుమార్ యాదవ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

• వీసీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

మహబూబ్‌నగర్, మార్చి 1 : ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించడంతో పాటు పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి వీసీ ద్వారా కలెక్టర్లతో మాట్లాడారు. మార్చి 18 నుంచి ప్రారంభం కానున్న పది పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీఆర్‌వో రవికుమార్, జెడ్పీ సీఈవో రాఘవేంద్రరావు, డీఈవో ఉన్నారు.

పాత బిల్లులతో ఇసుక అక్రమ రవాణా

• అడ్డుకున్న ఎంపీపీ, బీఆర్‌ఎస్ నాయకులు

తాసీల్దార్ రాజునాయక్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపీపీ, మండల నాయకులు

మిడ్జిల్, మార్చి 1: పాత బిల్లులను చూపి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను ఎంపీపీతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు అడ్డుకున్నారు. శుక్రవారం మండలంలోని అయ్యవారిపల్లి నుంచి ఇసుకను తరలిస్తున్న టిప్పర్లను రాణిపేటలో అడ్డుకున్నారు. అనుమతిపత్రాలు, వే బిల్లు చూపాలని ఎంపీపీ సుదర్శన్, మండల నాయకులు అడిగారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి వెళ్లి, ఎలాంటి పత్రాలు చూపకపోవడంతో ఇసుక టిప్పర్లను మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టీఎస్‌ఎండీసీ అధికారులు, ఇసుక మాఫియాతో కుమ్మక్కై వే బిల్లు లేకున్నా ఇసుక రవాణా చేస్తున్నారని అన్నారు. ఇసుక అనుమతులను వెంటనే రద్దు చేయాలని, అక్రమ రవాణాను ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తాసీల్దార్ రాజునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సోషల్ మీడియా మండల అధ్యక్షుడు భీంరాజు, బీఆర్‌ఎస్ నాయకులు బాలు, జగన్‌గౌడ్, గోపాల్, జగన్‌గౌడ్, సురేశ్, రాములు, రామ్‌చరణ్ ఉన్నారు.

తప్పిపోయిన మహిళ కుటుంబానికి అప్పగింత

చెన్నమ్మనుకు టుంబస భ్యులకుఅప్పగిస్తున్న పోలీసులు

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మార్చి 1 : తప్పిపోయిన మహిళ ఆచూకీ తెలుసుకొని వారి కుటుంబానికి శుక్రవారం పోలీసు లు అప్పగించారు. పోలీసులు తెలిపిన ప్ర కారం.. మహబూబ్‌నగర్‌లోని క్రిష్టియన్‌పల్లికి చెందిన పిట్టల చెన్నమ్మ రెండు నెలల కిందట కరీంనగర్ జిల్లా మెట్పల్లి వద్ద గల బంధువుల ఇంటికి వెళ్లింది. తిరుగు ప్రయాణంలో కరీంనగర్‌లో తప్పిపోయింది. ఆమె ఆచూకీ కోసం సామాజిక మాధ్యమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధి శ్రావణ్ పోస్టు చేశారు. ఈ విషయాన్ని గమనించిన కరీంనగర్‌లోని అనాథాశ్రమ నిర్వాహకుడు శ్రీనివాస్ చెన్నమ్మ ఆచూకీని శ్రావణ్‌కు తెలిపాడు. దీంతో కరీంనగర్ రూరల్ పోలీసులు చెన్నమ్మను భర్త చంద్రయ్య, కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

మిడ్జిల్, మార్చి1: వ్యవసాయ పొలంలో అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని అయ్యవారిపల్లిలో చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. అయ్యవారిపల్లికి చెందిన బాల్‌రాజు(35) గురువారం రెడ్డిగూడలోని శ్రీనివాస్‌రెడ్డి పొలంలో కూలి పనులకు వెళ్లారు. సాయంత్రం పొలంలోనే అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. చుట్టుపక్కల వారు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. బాల్‌రాజు శరీరంపై గాయాలు ఉండడంతో తన భర్తను కొట్టి చంపారని భార్య సావిత్రి ఆరోపించారు. మృతదేహాన్ని జడ్చర్ల ప్రభుత్వ దవాఖానకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. బాల్‌రాజుకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై భార్య శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఆనంద్ తెలిపారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

నారాయణపేట, మార్చి 1 : శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో మార్చి 31వ తేదీ వరకు 30,30(ఎ) పోలీస్‌యాక్ట్ 1861 అమల్లో ఉంటుందని డీఎస్పీ లింగయ్య శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా, ప్రజాధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించేలా చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదన్నారు.

సింగిల్‌విండో కార్యాలయం తనిఖీ

భూత్పూర్, మార్చి 1 : జిల్లా సింగిల్‌విండో అధికారి పద్మ సింగిల్‌విండో కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, రైతులకు ఇచ్చిన రుణాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఈవో రత్నయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రోబోటిక్స్ నైపుణ్య అవార్డు

పాలమూరు, మార్చి 1 : హైదరాబాద్‌లోని సోహం అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో రోబోటిక్స్‌లో నైపుణ్యం సాధించిన విద్యార్థులకు అవార్డులు ప్రకటించారు. ఈ అవార్డుల్లో 17 జిల్లాల్లోని 252 ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొనగా, మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రథమస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

6న బహిరంగ వేలం

మూసాపేట(అడ్డాకుల), మార్చి 1 : దక్షిణకాశిగా పేరుగాంచిన కందూరు రామలింగేశ్వరస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలతో పాటు ఒక సంవత్సరం ప్రసాదాల విక్రయాలు, తలనీలాల సేకరణ కోసం నిర్వహించే బహిరంగ వేలంపాటలో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ఈవో రాజేశ్వర్‌శర్మ కోరారు. శుక్రవారం ఆయన ఆలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ 2024–25 సంవత్సరానికి సంబంధించి కొబ్బరికాయలు, తలనీలాలు, లడ్డు, పులిహోర ప్రసాదాలు అమ్ముకోవడానికి ఆలయ ప్రాంగణంలో గ్రామ పెద్దలు, నిర్వాహకుల సమక్షంలో ఈనెల 6వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు డీడీ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. ఇతర వివరాల కోసం 9949024710 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

తాసీల్దార్ కార్యాలయానికి బెంచీల వితరణ

మరికల్, మార్చి 1 : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయానికి నిత్యం ప్రజలు, రైతులు వచ్చి ఎండలో నిలబడుతుండడం చూసిన మరికల్‌కు చెందిన వైడీ గుప్త, రైతు రాములు శుక్రవారం తాసీల్దార్ సునీత సమక్షంలో నాలుగు బెంచీలను వితరణ చేశారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గోపాల్‌రావు, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు నిధులు మంజూరు

ధన్వాడ, మార్చి 1 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ధన్వాడ మండలానికి జెడ్పీ నిధులు రూ.20లక్షలు మంజూరైనట్లు జెడ్పీటీసీ విమలాదేవి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని కొండాపూర్‌కు రూ.8లక్షలు, కంసాన్‌పల్లికి రూ.4లక్షలు, మందిపల్లికి రూ.4.50లక్షలు, పాతపల్లికి రూ.3.50లక్షలు కలెక్టర్ కోయ శ్రీహర్ష కేటాయించారన్నారు. ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఆస్తిపన్నుపై వడ్డీ బకాయిలకు ఆఫర్

నారాయణపేట, మార్చి 1: 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మున్సిపల్ పన్ను బకాయిలపై వడ్డీని 90శాతం మాఫీ చేస్తామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సునీత శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

వేసవిలో తాగునీటి సమస్య రానీయొద్దు

• నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

పంచాయతీకా ర్యదర్శులకుసూ చనలుచేస్తు న్నకలె క్టర్ శ్రీహర్ష

ఊట్కూర్, మార్చి 1 : వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులదేనని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాలవారీగా తాగునీటి వనరుల గురించి ఆరా తీశారు. తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఎవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా నాటిన మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి కూలీల సంఖ్యను పెంచి పనులను వేగవంతం చేయాలన్నారు. పైపులైన్ల లీకేజీ, రోడ్లు డ్యామేజ్ కాకుండా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది, రికార్డు గదులను తనిఖీ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో తాసీల్దార్ మమత, ఎంపీడీవో ధనుంజయగౌడ్, ఎంపీవో రాజు, సూపరింటెండెంట్ కొండన్న, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేంద్రారెడ్డి, ఆర్ఐలు శ్రావణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలకు సెల్‌ఫోన్లు తేవొద్దు

నారాయణపేట టౌన్, మార్చి 1 : పరీక్ష కేంద్రాలకు సెల్‌ఫోన్లు తీసుకురావొద్దని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిర్వహించిన వీసీలో పాల్గొని అనంతరం అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇంటర్, పదో తరగతి పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈవో శైలజ, డీఈవో ఘని, డీఎస్పీ లింగయ్య, డీఐఈవో రియాజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలనుఅం దిపుచ్చుకోవాలి

• పీయూ వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్

మాట్లాడుతున్నవీ సీల క్ష్మీకాంత్‌రాథోడ్

పాలమూరు, మార్చి 1 : విద్యార్థులు తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ లక్ష్మీకాంత్ రాథోడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాలమూరు విశ్వవిద్యాలయంలో శుక్రవారం పీయూ లైబ్రరీ ఆడిటోరియంలో స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీసీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి క్షణం ముఖ్యమైనదని, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలన్నారు. స్టడీ సర్కిల్ ద్వారా ఎంతో మంది ఉద్యోగాలు సాధించారని, పోటీ పరీక్షలకు అనుగుణంగా విలువైన పుస్తకాలు తెప్పిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే లైబ్రరీలో కావాల్సిన పుస్తకాలు ఉన్నాయని, కరెంట్ అఫైర్స్‌కు సంబంధించిన బుక్స్, మ్యాగజైన్లను అందుబాటులోకి తెస్తామన్నారు.

ఓటీఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

• మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 1 : ఆస్తిపన్నుపై 90శాతం వడ్డీ మాఫీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ స్కీం(ఓటీఎఫ్)పై శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2022–23మార్చి చివరి నాటికి ఆస్తి పన్ను బకాయిల్లో అసలును ఈ ఏడాది మార్చి 31లోగా చెల్లిస్తే 90శాతం వడ్డీకి మాఫీ వర్తిస్తుందన్నారు. 2023 ఆర్థిక సంవత్సర బకాయిలను వడ్డీతో సహా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎవరైనా చెల్లిస్తే 90శాతం వడ్డీ రాయితీ మొత్తాన్ని తరువాత సంవత్సరంలో చెల్లించాల్సిన ఆస్తి పన్నుల్లో సర్దుబాటు చేస్తారని తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న కారు : ఇద్దరికి గాయాలు

మాగనూరు, మార్చి 1 : మండల కేం ద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని కారుఢీకొట్టిన ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. జోగుళాంబ గద్వా ల జిల్లా కేటీదొడ్డి మండలం ఎంకిజేడుకు చెందిన వేమారెడ్డి, వీరారెడ్డి సొంత పనుల కోసం ద్విచక్ర వాహనంపై రాయిచూర్ నుంచి మక్తల్‌కు వెళ్తుండగా మాగనూరు పోలీస్‌స్టేషన్ సమీపంలోకి రాగానే కారు ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో వీరారెడ్డి, వేమారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని స్థానికులు మక్తల్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా, పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం రాయిచూర్‌కు తరలించారు. గాయపడిన వేమారెడ్డి భార్య పల్లవి ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అబ్దుల్‌ఖాదర్ తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ..



గుడిగండ్ల పాఠశాలలో ఉపాధ్యాయులుగావ్యవ హరించినవిదా ర్థులు

ఊట్కూర్, మార్చి 1 : మండలంలోని మల్లేపల్లి ప్రాథమిక పాఠశాల, పులిమామిడి శ్రీసాయి విద్యానికేతన్‌లో విద్యార్థులు శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా తరుణ్, డీఈవోగా మనోజ్, ఎంఈవోగా భవాని, హెచ్‌ఎంగా బిందుశ్రీ వ్యవహరించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటయ్య, కరస్పాండెంట్ వసంత్‌కుమార్, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు సత్యనారాయణ, నర్సింగప్ప, డీఆర్‌పీ శ్రీకాంత్, సీఆర్‌పీ రాజశేఖర్ పాల్గొన్నారు.

గుడిగండ్ల పాఠశాలలో..

మక్తల్ టౌన్, మార్చి 1 : మండలంలోని గుడిగండ్ల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

ఆలయాలకు పూజా సామగ్రి వితరణ

మూసాపేట, మార్చి 1 : మండల కేంద్రంతోపాటు సంకలమద్ది తదితర గ్రామాల్లోని 21 ఆలయాలకు శుక్రవారం మూసాపేటకు చెందిన సామాజిక కార్యకర్త ప్రవీణ్‌కుమార్ పూజా సామగ్రిని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి వేడుకలను పుస్కరించుకొని గ్రామాల్లో ఉండే 21 పురాతన ఆలయాలకు ముందస్తుగానే ధూప, దీప నైవేద్యాల కోసం 21 రకాల పూజా సామగ్రిని నెల రోజులకు సరిపడేలా అందజేశామని, ఆలయాల సంరక్షణ బాధ్యతగా భావిస్తున్నామ న్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మరికల్, మార్చి 1 : మండలంలోని పుసల్‌పాడ్‌లో మృతిచెందిన బొక్కల వెంకట్‌రెడ్డి కుటుంబాన్ని నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట వీరన్న, సూర్యమోహన్, హర్షవర్ధన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

పాలమూరు, మార్చి 1 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కళాశాలలో ఎన్టీఆర్ జీడీసీ కప్ 2023–24 క్రీడాపోటీలు నిర్వహించారు. విద్యార్థులు టేబుల్ టెన్నిస్, టెన్నికాయిట్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుందన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఊట్కూర్, మార్చి 1 : మండలంలోని తిప్రాస్‌పల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ పీఏసీసీఎస్ చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం నిధులు రూ.5లక్షల వ్యయంతో పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆంజనేయులు, సత్యనారాయణ, లింగం, వెంకటేశ్, రామకృష్ణ పాల్గొన్నారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

నవాబ్‌పేట, మార్చి1: పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డా.నరేశ్‌చంద్ర కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ మీటింగ్‌కు ఆయన హాజరై మాట్లాడారు. ఈనెల 3న ఆదివారం అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని, ఐదేండ్ల లోపు పిల్లలందరికీ చుక్కల మందు వేయించాలన్నారు.

ఎంపీటీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

• సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుమార్‌గౌడ్

మహబూబ్‌నగర్, మార్చి 1 : ఎంపీటీసీలకు నిధులు, విధులు, అధికార బాధ్యతలు సమర్థవంతంగా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉన్నదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వీవీ కన్వెన్షన్ హాల్‌లో ఎంపీటీసీల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 18ఏండ్లుగా తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఎంపీటీసీలు నిలబడి శాసన మండలిలో తమ అవేదనను తెలియజేసేందుకు అవకాశం ఉందన్నారు. అనంతరం పలువురు సభ్యులు వారి అభిప్రాయాలను తెలిపారు. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీరవీందర్, కోశాధికారి రాజు, కృష్ణ, వీరరాఘవరెడ్డి, సుబ్బయ్యయాదవ్, విజయ్, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కృష్ణ, మార్చి 1 : మండలంలోని మురహరిదొడ్డిలో కృష్ణానది నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. మురహరిదొడ్డికి చెందిన కుమ్మరి రాజు కృష్ణానది నుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేంద్రబాబు తెలిపారు.

ఉపాధ్యాయుల ఉద్యోగొన్నతులు చేపట్టాలి

నవాబ్‌పేట, మార్చి1: ఉపాధ్యాయ ఉద్యోగొన్నతులు వెంటనే చేపట్టి, ప్రభుత్వ విద్యను పటిష్టం చేయాలని పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతిసింగ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలల్లో 5,500 హెచ్‌ఎంల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మెగా డీఎస్సీ నిర్వహించక ముందే ఉద్యోగొన్నతులు చేపట్టాలన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

జడ్చర్ల టౌన్, మార్చి 1: మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణస్వామి మందిరం ఆవరణలో శుక్రవారం ఉచిత ఆక్యుప్రెషర్, న్యాచురోపతి వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన హీలర్లు వేముల విజయలక్ష్మి, సుభాష్, వీణ, సబిత, శైలజ, ప్రసన్న, రుక్మిణి, హరిధర్, శ్రీకాంత్ పాల్గొని రోగులకు ఆక్యుప్రెషర్ నాడీవైద్యంతో పరీక్షలు చేశారు. కార్యక్రమంలో చిత్తనూరి ఈశ్వర్, రామకృష్ణ, నీల సంగమేశ్వర్, తిరుపతిరెడ్డి, సంస్కారభారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, లావణ్య పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీల వాటా కేటాయించాలి



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్రగౌడ్

నవాబ్‌పేట, మార్చి1: చట్టసభల్లో బీసీల వాటా సాధనకై మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్రగౌడ్ తెలిపారు. మండలంలోని కేశవరావుపల్లి పంచాయతీ మెరుగోనిపల్లిలో ఏర్పాటు చేసిన పాదయాత్ర ప్రారంభ కార్యక్రమానికి బీసీ సంఘాలకు చెందిన పలువురు నాయకులు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పండుగ సాయన్న స్వగ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్రగౌడ్ మాట్లాడుతూ బీసీ బిడ్డ పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకొని, ఆయన పుట్టిన ఊరి నుంచే బీసీ వాటా సాధనకై పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు సిద్ధేశ్వర్ పటేల్, సాయి నరేందర్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

మక్తల్ టౌన్, మార్చి 1 : సీసీ రోడ్ల నిర్మాణం పేరుతో ఇసుకను అక్రమంగా తరలిస్తూ కొందరు సొమ్ము చేసుకుంటున్నా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మక్తల్ మండలంలోని చిన్నగోప్లాపూర్, భగవాన్‌పల్లి గ్రామాల్లో సీసీ నిర్మాణం కోసం ఇసుక అవసరమని తాసీల్దార్ సువర్ణరాజుతో శుక్రవారం రెండు గ్రామాలకు 20 ట్రిప్పుల ఇసుకకు అనుమతి పొందారు. చిట్యాలకు చెందిన కాంగ్రెస్ ఎంపీటీసీ సీసీ రోడ్ల పేరుతో ఇసుకను బయటి మార్కెట్‌కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయమై తాసీల్దార్ సువర్ణరాజును వివరణ కోరగా, జాతీయ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్ల నిర్మాణానికి 20 ట్రాక్టర్ల ఇసుకను సరఫరా చేసేందుకు అనుమతి ఇచ్చామన్నారు. అక్రమంగా శ్రీపాద ఆశ్రమానికి ఇసుక తరలిస్తున్నారని తెలియదని, విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.